వేడుకగా 'పూలమాల' కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న సురేశ్‌నాయక్

ఘట్‌కేసర్: భారత్ ప్రతిష్టతను ప్రపంచ పటంలో పెట్టిన ఘనుడు అంబేడ్కర్ అని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేశ్ నాయక్ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం నిర్వహించిన పూలమాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అంబేడ్కర్ భారతదేశానికి దిశ, దశ చూపించారన్నారు. ప్రపంచంలోని 60 దేశాల రాజ్యాంగాన్ని చదివి భారత్‌కు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. కార్యక్రమంలో మీసాల అరుణ్‌కుమార్, దాసు, అశోక్‌గౌడ్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, నరసింహ, నారాయణ, రాములు, లోకేశ్, శ్రవణ్ పాల్గొన్నారు.

మల్లన్న జాతరకు ఆహ్వానం



వజ్రేశ్‌యాదవ్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

మేడ్చల్‌రూరల్: మేడ్చల్‌లో నిర్వహించనున్న మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి హాజరుకావాలని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఆలయ నిర్వాహకులు, మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చాపరాజు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, రంజిత్, యాదవులు పాల్గొన్నారు.

మార్కండేయ భవన నిర్మాణానికి సహకరిస్తా..



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఈటల

కీసర: నాగారంలో నిర్మించనున్న మార్కండేయ భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందజేస్తానని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం జరిగిన నాగారం పద్మశాలి సంక్షేమ సంఘ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కమలం గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె.చంద్రారెడ్డి, పద్మశాలి సంఘ అధ్యక్షుడు కూరపాటి నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు వెంగల మధుసూదన్, కమిటీ సభ్యులు అక్కాలా సురేశ్, దుడుక రమేశ్, మంత్రి వెంకటేశ్, మాస్న ఆనంద్, ఇరుకుల శ్రీనివాస్, పెంట చంద్రమౌళి, మహిళా ప్రతినిధి వేంగల పద్మ పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



మేడ్చల్‌రూరల్: ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రీతమ్‌ను ఆదివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కలిశారు. నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, నాయకులు.. ప్రీతమ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తికుమార్, జిల్లా మహిళా కన్వీనర్ సునీత, నాయకులు శ్రీనివాస్, మల్లేశ్, వెంకటేశ్, నర్సింగ్‌రావు, నాగేందర్, రామలింగం, బాబు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



మంత్రి పొన్నంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మల్లాపూర్: ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం వల్ల చాలామంది ఆటో డ్రైవర్లు ఉపాధి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కారించాలని మంత్రిని కోరారు. ఇదిలా ఉండగా, ఆటో డ్రైవర్లకు బడ్జెట్ కేటాయించి, సమస్యను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని మారయ్య తెలిపారు. పొన్నంను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్.రూప్‌సింగ్, ఆటో యూనియన్ నేతలు ఉన్నారు.

పరమేశ్వర్‌రెడ్డిని కలిసిన నాచారం నాయకులు

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి రూ.10 కోట్లు కేటాయించినందుకు ఆదివారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డిని నాచారం డివిజన్ కాంగ్రెస్ నేతలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, మహేశ్ యాదవ్, నూతలకంటి రాజు, బండారి రఘు, గద్ద క్రాంతి, ప్రవీణ్‌చారి, శంకర్‌గౌడ్, బాలరాజ్, నరేశ్ ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మల్లాపూర్: నాచారం బాపూజీ కాలనీలో ఆదివారం రేడి టూ సర్వీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు, బీపీ, షుగర్ తదితర టెస్టులు చేసి రిపోర్టులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర యువత కమిటీ అధ్యక్షుడు శివనేత, నాచారం మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ అంపాల అనితారెడ్డి, లావణ్య, ఆర్కే నాయుడు. వరలక్ష్మి, నిత్య పాల్గొన్నారు.

చెరువులు, కుంటల పరిరక్షణే ధ్యేయం

19 చెరువులు, కుంటల రక్షణకు ఇన్‌చార్జ్, కేర్ టేకర్ల నియామకం



గాజులరామారం బంధం చెరువులో మట్టితో నింపుతున్న దృశ్యం

కుత్బుల్లాపూర్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలను పరిరక్షించేందుకు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఉత్తర్వుల మేరకు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల ఉప కమిషన్లు నరసింహ, మల్లారెడ్డి 19 చెరువులు, కుంటల రక్షణకు ఇన్‌చార్జ్‌లు, కేర్ టేకర్లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలు చోటుచేసుకోకుండా ఇన్‌చార్జ్‌లు రక్షణ చర్యలు చేపట్టనున్నారు.

◆ **కమిటీల ద్వారా నిరంతరం పర్యవేక్షణ..**

అయా చెరువులు, కుంటలకు ఇన్‌చార్జ్‌లుగా నియమితులైన అధికారులు బస్తీలవాసులతో చెరువుల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తారు. ఎవరైనా చెరువులు, కుంటలను అక్రమణలకు ప్రయత్నించినా, హద్దురాళ్లను తొలగించినా, మట్టితో నింపేందుకు యత్నించినా వెంటనే కమిటీల ద్వారా సమాచారం అందుకుని కబ్జా యత్నాలను అడ్డుకోవడంతో పాటు కబ్జారాయుళ్లపై చర్యలు తీసుకునేలా పకడ్బందీగా వ్యవహరించనున్నారు.

గాజులరామారం సర్కిల్ పరిధిలోని ఇన్‌చార్జ్, కేర్ టేకర్ల వివరాలు..

- ◆ గాజులరామారం ఓక్షిత ఎన్‌క్లేవ్ సమీపంలోని వడ్లకుంట చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జేకే నరేష్ (9121240321), కేర్ టేకర్‌లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు జి.ఉమాపతి (8143646722), బి.నరేష్‌కుమార్(9398291138).
- ◆ మెట్‌కానిగూడలోని కలమన్న కుంట ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జేకే నరేష్ (9121240321), కేర్ టేకర్‌లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు పి.శ్రీనివాస్ (9396220122), ఎస్.సుమలత (7601043121).
- ◆ గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లోని జగం బంధం కుంట చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జేకే నరేష్ (9121240321), కేర్ టేకర్‌లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు కే.అమృతయ్య(9640802763), కే. అశోక్(9705575762).
- ◆ గాజులరామారం గాలిపోచమ్మ బస్తీలోని మద్దెల కుంట చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జేకే నరేష్ (9121240321), కేర్ టేకర్‌లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.సత్య నారాయణ (9553320206), జి.లింగం (9177757534).
- ◆ లాస్‌సాబ్‌గూడ రామన్‌చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ కె.కల్యాణ్ (7995077953), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు బి.వెంకటేష్(9849362691), ఎం.అరుణ్‌కుమార్ (9701818100).
- ◆ గాజులరామారం ఓక్షిత హిల్స్ వ్యూలోని చింతల చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ కె.కల్యాణ్ (7995077953), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు బి.వినేష్ (9177177469), పి.అకాష్ (7416504171).
- ◆ గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లోని బంధం చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ కె.కల్యాణ్ (7995077953), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.వెంకటేష్(8519974663), టి.రవి(9848713181).
- ◆ గాజులరామారం ఆక్సిజన్ పార్కు సమీపంలోని బాగందాని కుంట ఇన్‌చార్జ్‌గా ఏఈ కె.కల్యాణ్ (7995077953), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు బొడ్డు శ్రీనివాస్(96038278979), బి.శ్రీనివాస్ (9154312479).
- ◆ సూరారం శ్రీరామ్‌నగర్‌లోని కొత్తకుంట చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జి.సంగీతబాయి (9676801192), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.రాజేష్ (8801115228), ఈ.అనీల్ (9912758957).
- ◆ సూరారం ప్రధాన రోడ్డులోని లింగం చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జి.సంగీతబాయి (9676801192), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఏ.సతీష్(9951235580), పి.రాజేష్ (7386813166).
- ◆ సూరారం విశ్వకర్మ కాలనీలోని పంతులు చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ జి.సంగీతబాయి (9676801192), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు కె.రాజేశ్వరరావు (9346347036), ఆర్.ప్రశాంత్‌రాజ్ (8801606589).
- ◆ సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి పక్కన గల పెద్ద చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ టి.సంపత్ (7995077961), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు కె.సోమయ్య (90105 25292), ఎం.రాజ్‌కుమార్ (8374530877).
- ◆ సూరారం విశ్వకర్మకాలనీలోని చిన్న బంధం చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ టి.సంపత్ (7995077961), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు యు.సత్యనారాయణ (9550275634), టి.రమేష్ (9949244834).
- ◆ సూరారం విశ్వకర్మకాలనీలోని పెద్ద బంధం చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ టి.సంపత్ (7995077961), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎస్.ప్రభాకర్ (8341412503), ఏ.ప్రభుకుమార్ (9346222041).
- ◆ సూరారం విశ్వకర్మకాలనీలోని మహబూబ్‌కుంట చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ టి.సంపత్ (7995077961), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎస్.గణేష్ (8639502030), డి.మహేందర్ (9700149889).

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో..

- ◆ జీడిమెట్ల గ్రామంలోని వెన్నెలగడ్డ ఎన్నా చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ సురేందర్ నాయక్ (7995077952), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎస్.జగదీష్ (85228 42289), బి.బాలపోచయ్య(94410 90589).
- ◆ జీడిమెట్ల గ్రామం ఆర్టీఏ కార్యాలయం సమీపంలోని అల్లం చెరువు ఇన్‌చార్జ్‌గా ఏఈ సురేందర్ నాయక్ (7995077952), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు పి.మురళి (9959851779), కే.రాజు (97011 85552).
- ◆ జీడిమెట్ల డివిజన్ సుభాష్‌నగర్ ఫాక్స్‌సాగర్ చెరువు ఇన్‌చార్జ్‌గా టీపీఎస్ ప్రభావతి (9154299727), కేర్ టేకర్లుగా ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్లు సి.రాజు (9059585096), బి.శ్యామ్‌రావు (9676177007).

అసలు ఇన్‌చార్జ్‌ల బాధ్యతలేంటీ?

- ◆ జంట సర్కిళ్ల పరిధిలోని చెరువుల ఇన్‌చార్జ్‌లుగా నియమితులైన అధికారులు,కేర్ టేకర్లు ప్రతిరోజు చెరువులు, కుంటలను సందర్శించి లేక్‌వైజ్ రిజిస్టర్‌ను నిర్వహించాల్సి ఉంటుంది. సైట్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతో పాటు ఏమైనా అక్రమణలు,వ్యర్థాలు, చెత్త, రసాయనాలు డంపింగ్ చేస్తున్నా, చెరువులో డ్రైనేజీ, రసాయనాలు తదితర విషయాలను ఉన్నతాధికారులకు నివేదించాలి.

దామర చెరువుపై హైకోర్టు కమిటీ నివేదిక..

- ◆ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో అక్రమణలకు గురైన చెరువులను హైకోర్టు నియమించిన కమిటీ సభ్యులు పరిశీలించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిదిలోని దుండిగల్ దామర చెరువును పరిశీలించిన డిప్యూటీ సొలిసిటిటర్ ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ జీపీ శ్రీకాంత్‌రెడ్డిలతో కూడిన కమిటీ సభ్యులు దామర చెరువులో చోటు చేసుకున్న అక్రమణలను ఫొటోలతో సహా హైకోర్టుకు నివేదించారు.

మచ్చుకు కొన్ని ఆక్రమణలు..

- ◆ గాజులరామారం సర్వే నంబర్ 468లోని 12.20 ఎకరాల్లో విస్తరించి ఉన్న బంధం చెరువు 5 ఎకరాల మేర కబ్జాకు గురైంది. మిగిలిన చెరువును సైతం కబళించేందుకు కబ్జారాయుళ్లు ప్రయత్నిస్తున్నారు. శివసాయిహిల్స్ కాలనీకి ఆనుకుని చెరువు వైపు ఓ వ్యక్తి భవన నిర్మాణ వ్యర్థాలను చెరువులో డంప్ చేస్తున్నాడు. ఇప్పటికే అక్రమణలను పూడుకుపోయి రూపురేఖలు మారిపోయిన బంధం చెరువును పరిరక్షించకుంటే కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది.
- ◆ సూరారం కట్టమైసమ్మ సమీపంలోని లింగ చెరువును రాజీవ్‌గృహకల్పకు ఆనుకుని ఉన్న వైపు కొందరు వ్యక్తులు మట్టితో నింపుతున్నారు. ఇప్పటికే కలుషిత జలాలతో మురుగు కుంటగా మారిన చెరువు కబ్జాలతో మరింత కుచించుకుపోయే ఆస్కారముంది. ఇప్పికైనా అధికారులు స్పందించి కబ్జారాయుళ్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నష్టపరిహారం కోసం బాధితుల వినతి



వినతిపత్రం అందజేస్తున్న రైల్వే వంతెన బాధితులు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ రైల్వే వంతెన భూ నిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు 60 గజాల స్థలం ఇప్పించాలని కోరుతూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్‌కు కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణముదిరాజ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. శనివారం ఆయన నివాసంలో కలిసి 15 ఏళ్ల క్రితం వంతెన నిర్మాణం ప్రారంభమైందని, అయితే టీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు అసంపూర్తిగా ఉన్నాయని లేఖలో తెలిపారు. బ్రిడ్జి పనుల కారణంగా వ్యాపారస్తులు జీవనోపాధి కోల్పోతున్నారని ఆవేదన చెందారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో భాస్కర్, మహేశ్, రాకేశ్, వెంకటేశ్, వెంకటేశం, పోచయ్య, భీష్మ, మధు, శ్రీనివాస్, వినోద్, శివ, రాజేశ్ ఉన్నారు.

సంక్షేమ బోర్డుతో కార్మికులకు భరోసా



బాధిత కుటుంబాలకు చెక్కులు అందచేస్తున్న మస్తాన్‌బీ

జవహర్‌నగర్: కార్మిక మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం భవన నిర్మాణ కార్మికులకు జవహర్‌నగర్ కార్పొరేషన్ ఆఫీసులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్‌బీ మాట్లాడుతూ.. కార్మికులు తమ హక్కులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుదామన్నారు. కార్మికులు సంక్షేమ బోర్డులో పేరును నమోదు చేసుకుంటే తమ కుటుంబానికి ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు. కార్డు పొందిన వారు ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. సహజ మరణం పొందిన వారికి రూ.1.30 లక్షలు, ప్రమాదానికి గురైతే రూ.30 వేలు సంక్షేమ బోర్డు అందచేస్తుందని చెప్పారు. అనంతరం భర్తలు కోల్పోయిన లలిత, రాధమ్మకు ఒక్కొక్కరికి రూ.1.30 లక్షలు, ప్రమాదానికి గురైన నలుగురికి రూ.30 వేలు(ఒక్కొక్కరికి) అందచేశారు. ఈ కార్యక్రమంలో సవితాగౌడ్, మిరా, నాగమణి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా సినర్జీ-2024 వార్షికోత్సవం



విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న రాజేశ్వర్‌రెడ్డి, నీలిమా

ఘట్‌కేసర్: వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ(టీఏయూ) లో ఆదివారం సినర్జీ-2024 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సుతో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు పరిష్కారం చూపాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రామచంద్రం, రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల, సీఈఓ నీలిమా, డీన్‌లు విష్ణుమూర్తి, ముత్తారెడ్డి, సతీశ్‌కుమార్, లక్ష్మీప్రసన్న, నారాయణరెడ్డి, వసుధ, నిర్వాహకులు ప్రొఫెసర్ శ్రీనివాస్, చలపతి, తారాసింగ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ మల్లేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్ మీటర్లతో నీటి వృథాకు చెక్

సాక్షి, సిటీబ్యూరో: నీటి వృథాను అరికట్టే ఉద్దేశ్యంతో తాము అందుబాటులోకి తెచ్చిన ఇంటర్నెట్ ఆధారిత వాటర్ ఆన్ స్మార్ట్ వాటర్ మీటర్లకు నగరంలో ఆదరణ పెరుగుతోందని నగరానికి చెందిన స్మార్టర్ హోమ్స్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. కూకట్‌పల్లి, బీరంగూడ వంటి ప్రాంతాల్లో వీటిని ప్రయోగాత్మకంగా వినియోగించి ఫలితాలు నిర్ధారించారని వివరించారు. ఈ మీటర్ల ద్వారా తాము వినియోగిస్తున్న నీటి పరిమాణంతో పాటు అందుకు అవుతున్న వ్యయాన్ని, అలాగే లీకేజీ సమస్యలను సైతం తెలుసుకోవచ్చన్నారు.

ఒత్తిడి లేని విద్యా బోధన అవసరం

బోడుప్పల్: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేద్దామని చైల్డ్ సైకాలజిస్ట్ ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్నరావు అన్నారు. బోడుప్పల్‌లో జరిగిన కిడ్ జీ ప్లే స్కూల్, సన్ ఫ్లవర్ స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోత్స్నరావు మాట్లాడుతూ.. పిల్లలకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయడంతో పాటు ఆటపాలతో అలరించాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యా బోధన చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సందేశం, మెసేజ్ ఉన్న నృత్యాలు చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్(జీ లెరన్ లిమిటెడ్) నాగభూషణం, క్రిసలిస్ మేనేజర్ చాణిక్య ఓంకారం, కిడ్ జీ, సన్ ఫ్లవర్ ఫౌండర్స్, కరస్పాండెంట్ అంజద్ అలీ, ప్రిన్సిపాల్ షైనాజ్ అలీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు

అల్వాల్: పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పదో తరగతి విద్యార్థులకు సూచించారు. నేటి(సోమవారం) నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మల్కాజిగిరి నియోజకవర్గంలో పరీక్షలు రాసే విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

అభివృద్ధి పనులకు రూ. 25 లక్షలు మంజూరు

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీల్లో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం రూ.25 లక్షలను మంజూరు చేసినట్టు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన నిధుల మంజూరు పత్రాన్ని కాలనీ సంఘాల పెద్దలకు ఆదివారం అందజేశారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నిధులు విడుదల చేయిస్తున్నట్టు పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.

పోలీసుల అదుపులో అపరిచిత వ్యక్తి



కుషాయిగూడ: అనుమానస్పదంగ కాలనీలో సంచరిస్తున్న అపరిచితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన ఆదివారం చర్లపల్లి డివిజన్‌లోని శ్రీ సాయికృష్ణ ఎన్‌క్లేవ్‌లో చోటు చేసుకుంది. కాలనీలోని ఓ ఇంట్లోకి చొరబడిన అపరిచిత వ్యక్తి.. చిన్న పిల్లలను ఎత్తుకెళ్లేందుకు యత్నిస్తుండగా స్థానికులు గమనించి కేకలు వేశారు. దీంతో పారిపోతున్న వ్యక్తిని ఇరుగు పొరుగు వారు పట్టుకొని నిలదీయగా పొంతన లేని సమాధానం చెప్పడంతో పోలీసులకు అప్పగించారు. కాలనీల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే 100కి డయల్ చేయాలని ఈ సందర్భంగా సీసీఎస్ ప్రతినిధులు ప్రజలకు సూచించారు. ఇదిలా ఉండగా, పోలీసులు అదుపులో ఉన్న వ్యక్తి వివరాలు ఇంకా తెలియరాలేదు.

చెంగిచర్ల స్లాటర్ హౌస్‌తో ఇబ్బందులు



బోడుప్పల్: చెంగిచర్ల స్లాటర్ హౌస్ నుంచి దుర్వాసన రాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ 1వ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, కాలనీవాసులు ఆదివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. స్లాటర్ హౌస్ వల్ల గత పది రోజులుగా విపరీతమైన దుర్వాసన వస్తోందన్నారు. ఇప్పటికే పలుమార్లు నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. చిన్న పిల్లలు, గర్భిణులకు శ్వాస కోశ సంబంధ వ్యాధులు వస్తున్నాయని, భూగర్భ జలాలు సైతం కలుషితమవుతున్నాయని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు. అనంతరం మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

'బీరప్పగడ్డ' కాలనీ అధ్యక్షుడిగా శివకుమార్

ఉప్పల్: బీరప్పగడ్డ వెస్ట్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాచకొండ శివకుమార్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీరప్పగడ్డ కమ్యూనిటీహాల్‌లో కాలనీ పెద్దలు సామల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో శివ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు.

సీసీ కెమెరాలతో నేరాల అదుపు: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మల్లాపూర్: నేటి సమాజంలో నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు కీలక వహిస్తున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ కెఎల్‌రెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.4 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఇతర కాలనీల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పల్లా మహేందర్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాగలక్ష్మి, కోశాధికారి విద్యాసాగర్, వెంకట్‌రెడ్డి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సంవృద్ధి సాధించాలి



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్

బోడుప్పల్: మహిళలు స్వయం సంవృద్ధి సాధించే దిశగా అడుగులు వేయాలని బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ అన్నారు. 15వ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జీ సిగురు రేణుక రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ.. ఇంటి వద్ద ఉండే మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ నేర్పించడం అభినందనీయమన్నారు. శిక్షణ కార్యక్రమం ఏడాది పొడవునా ఉంటుందని, ఈ అవకాశాన్ని 15వ డివిజన్ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్థిక స్తోమత ఉన్నవారు పేదలకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో టెలిఫోన్ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సిగురు రవికుమార్, మహిళలు పాల్గొన్నారు.